వాయిస్ ఆఫ్ ప్రజలు
వాయిస్ టుడే
Special
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
సోమవారం, నవంబరు 10, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



# మున్నూరు కాపుల ఐక్యతకు కార్తీక వనభోజనాలు వేదిక





## అతిథుల ప్రసంగాలతో సభలో ఉత్సాహం

గద్వాల, నవంబర్ 10 : కార్తీకమాసం సందర్భంగా గద్వాల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మున్నూరు కాపుల వసతిగృహ ప్రాంగణంలో వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం జరిగిన శివాలయ అభిషేకాలు, ఉసిరి చెట్టు పూజలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కుటుంబాలు, యువత, పెద్దలతో కిటకిటలాడింది. సాన్నిహిత్యం పెంపొందించుకోవడం, ఐక్యత సందేశం పంచుకోవడం ఈ వేదిక యొక్క ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమానికి గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అమెరికా కన్వీనర్ సంగని రజినీకాంత్, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హైకోర్టు ఏజీపీ ఆనంద్ తదితరులు హాజరై ఐక్యత, అభివృద్ధిపై కీలక సందేశాలను పంచుకున్నారు.

**అతిథుల ప్రసంగాలు..**
**ఉద్వేగం, ఉత్సాహంతో నిండిన పిలుపులు**

### "మన గురించి మనమే మాట్లాడుకోకపోతే ఎవరు మాట్లాడతారు?" సంగని రజినీకాంత్

అమెరికా కన్వీనర్ రజినీకాంత్ ఉత్సాహభరిత ప్రసంగం సభలో ఉన్న ప్రతీ ఒక్కరిని అలరించింది:

"నిజం చెప్పాలంటే మన గళాన్ని మనమే ఎత్తకపోతేలి, మన కోసం ముందుకు వచ్చే వారు ఉండరు."

"అమెరికాలో 3 వేల మంది మున్నూరు కాపులను ఒకే వేదికపై నిలబెట్టగలిగాం.. మరి మన స్వదేశంలో మనమే ఎందుకు విభజనలో పడాలి?"

"ఒకే జెండా, ఒకే గుండె, ఒకే దారిలో నడిచిన రోజు ు లిమన శక్తిని ఎవరు అడ్డుకోలేరు."

"మల్లన్న మన చిహ్నం.. మన చరిత్రను రాసుకోవడం మన హక్కు, అదీకాదు మన బాధ్యత."

"మనకు ఒకే జెండా – ఒకే అజెండాలి అవసరం. మన మూలాలు, మన చరిత్ర తెలుసుకుని భవిష్యత్తు తరాలకు అందించడం సంఘం బాధ్యత" అన్నారు. కొమురవెల్లి మల్లన్న కాపుల దేవుడు అని చెప్పే చరిత్రను వెలికి తీసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. అమెరికాలో ఉన్న విద్యార్థులు, కుటుంబాలకు ఎలాంటి సహాయం కావాలన్నా తమ టీం అందుబాటులో ఉంటుందని చెప్పారు. అతని ప్రతి మాట యువతలో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది.

### "పటేల్ అనే పేరు ఫ్యాషన్ కాదు.. మన ఐక్యతకు యుద్ధ నినాదం!" : కొత్త లక్ష్మణ్ పటేల్

యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ.. "మన సంఖ్య పెద్దది.. కానీ మన గుర్తింపు చిన్నదిగా కనిపిస్తోంది. కారణం ఏమిటంటే మన పేర్లు వేర్వేరు."

"పటేల్ అనే టైటిల్ ఫ్యాషన్ కాదు.. ఇది లిమన వంశ పౌరుషం, మన సామూహిక గౌరవం."

యువత ఎక్కడ ఐక్యంగా నిలబడితే అక్కడే కులాభివృద్ధి ఉంటుందని అన్నారు. "మనకు ఒకే టైటిల్ లేకపోవడం వల్ల పలు సమస్యలు వస్తున్నాయి. రెడ్డి, నాయుడు, పటేల్ వంటి వేర్వేరు పేర్లతో ఉండడం వల్ల గుర్తింపు తగ్గుతోంది.

"ఒక్కపేరుగా నిలబడితే ఏ ప్రభుత్వం, ఏ పార్టీ మన గళాన్ని ఉల్లంఘించలేరు."

"గద్వాల నుంచి నేను పిలుపిస్తున్నా ు లిమన పిల్లలు పటేల్ టైటిల్ పెట్టుకుంటే కొత్త చరిత్ర మొదలవుతుంది."ఈ ప్రసంగం సభను నినాదాలతో మార్మోగేలా చేసింది.

### "ఇగోలు దాచేసి ముందుకు రండి.. మన సమాజం ఏకమైతే ఆపడానికి ఎవ్వరికీ సాధ్యం కాదు!" : రాజా రెడ్డి

రాజా రెడ్డి తన గంభీర ప్రసంగంలో సమాజ సమస్యలను స్పష్టంగా ఉంచారు:

"మున్నూరు కాపులు లక్షల్లో ఉన్నారు.. కానీ మనం వందల సంఘాలుగా విడిపోయి ఉన్నాం."

"ఇప్పటికైనా ఇగోలు పక్కన పెట్టి ఒక్క లక్ష్యం.. సమాజాభివృద్ధి వైపు అడుగు వేయాలి."

"ఎదిగిన నాయకుడు సమాజానికి సేవ చేయాలి ఎదగని నాయకుడిని సమాజం నిలబెట్టాలి  ఇదే పరస్పర బలం."

"గద్వాల వసతిగృహానికి వ్యక్తిగతంగా అండగా ఉంటా. ఇది మన పిల్లల భవిష్యత్తు కోసం." ప్రాంగణం చప్పట్లతో కదిలిపోయింది.







### యువత పాల్గొనడం – కార్యక్రమానికి నూతన సంచలన శక్తి

యువత శ్రీనివాస్ రెడ్డి, భరత్ సింహరెడ్డి, నక్కశేఖర్ రెడ్డి, విజయభాస్కర్, జనార్ధన్ రెడ్డి, పెద్దోడ్డి నారాయణ, బాలు, వీరారెడ్డి, విజయ్, కొత్త గణేష్, రాఘవేంద్ర తదితరులు మొత్తం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

### వేదికపై ఉన్న నాయకులంతా ఒకే మాట చెప్పారు:

"ఐక్యతను నిజం చేసే శక్తి ఈ యువతలో ఉంది."

చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, అతిథులను ఆకట్టుకున్నాయి. ప్రస్తుత పరిస్థితులు – సమాజం ముందుకు సాగాల్సిన దిశ టైటిల్ ఏకరీకరణపై చర్చ వేగం అందుకుంది పటేల్ అనే సాధారణ టైటిల్‌పై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇది రాబోయే రోజుల్లో పెద్ద ఉద్యమం కావొచ్చనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజకీయ సమీకరణ కోసం సంఘం చురుగ్గా మారాలి. సంఖ్య బలం ఉన్నా రాజకీయ ప్రభావం తగ్గడానికి కారణాలు  విభజన, గళం ఏకం కాకపోవడమే అనే మాటలు గద్వాలలో వినిపించాయి. యువత రాజకీయ చైతన్యం ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సంవత్సరం కార్తీక వనభోజనాలు కేవలం సమావేశం కాదు..

మున్నూరు కాపుల ఐక్యత, గుర్తింపు, భవిష్యత్తు దిశపై కొత్త అధ్యాయానికి నాంది. అతిథుల మాటలు, యువత ఉత్సాహం, విదేశీ నాయకుల ప్రోత్సాహంతో ఈ సదస్సు ఒక కొత్త ఊపు, కొత్త ఆశలను తెచ్చింది.